క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యతనిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డిదేనని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో దుర్గి మండలానికి చెందిన అడిగొప్పల గ్రామానికి చెందిన పుట్టా వెంకటేశ్వర్లుకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన రూ. 60వేల చెక్కును బాధితుడు వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వ్యక్తి అనారోగ్యానికి గురై మృతి చెందకూడదని అన్ని రకాలుగా వైద్యం అందించేందుకు చేయూతనందిస్తూ కోట్ల రూపాయలను సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే అడిగొప్పల గ్రామానికి చెందిన పుట్టా వెంకటేశ్వర్లుకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో దుర్గి, అడిగొప్పల కు చెందిన పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

మాచర్ల: విద్యుత్ డివిజినల్ కార్యాలయ పరిధిలో జగనన్న కాలనీల విద్యుత్ లైన్ వర్కులు, కొత్త పోల్స్ నిర్మాణం, 33 కేవి ఫీడర్ల మరమ్మతుల నిమిత్తం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ రామయ్య తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం ఉదయం 9గం॥ల నుంచి 4గం॥ల వరకు మాచర్ల పట్టణం, రింగురోడ్డు, రైట్ కెనాల్ సబ్ స్టేషన్, మండాది, బోదిలవీడు, జమ్మలమడక, ఎన్ఎస్ డ్యాం, కొప్పునూరులలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పై సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేసే విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కారెంపూడి: స్థానిక 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉండదని ఏఈ తెలిపారు.

4న ప్రభుత్వ విప్ పీఆర్కే రెంటచింతల రాక

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలకు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ నెల 4న రానున్నట్లు ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం, వెలుగు ఏపీఎం ఎం.చినబాబు శుక్రవారం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 738 స్వయం సహాయక సంఘాల సభ్యులైన 7,098 అక్కాచెల్లెమ్మలకు రూ. 7,22,37,000 చెక్కును ప్రభుత్వ విప్ పీఆర్కే చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక శివాలయం ఆవరణలోని కల్యాణ మండపంలో మధ్యాహ్నం 12 గం.లకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

గురజాల : విధి నిర్వహణలో ఎవరూ అలసత్వం వహించవద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి అన్నారు. నగర పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పోషణ్ పక్వాడా కార్యాక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పౌష్టికాహారం సరిగ్గా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

4న మండల పరిషత్ సమావేశం

దుర్గి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 4వ తేదీ మంగళవారం ఉదయం 11గం॥లకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం శుక్రవారం తెలిపారు. సమావేశానికి ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి మండల పరిధిలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలువురు ప్రజా ప్రతినిధులు, మండలాధికారులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు వాహనాల వేలం

గురజాల : పలు కేసుల్లో పట్టుబడిన పలు వాహనాలు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని సెబ్ ఎస్ఐ జయరాం తెలిపారు. స్థానిక సెబ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అక్రమ తెలంగాణ తరలింపు, నాటు సారా తరలింపు వంటి కేసుల్లో పట్టుబడిన 6 వాహనాలను వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనాలన్నారు.

వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకొద్దాం

- క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు వివరించండి
- ప్రతిపక్ష దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో మరొక్కసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మానుకొండ కల్యాణ మండపంలో ‘మా నమ్మకం జగనన్న నువ్వే’ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జెసిఎస్ మండల ఇంచార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో 270 మందిని నియమించడంతో పాటు 1700ల మందిని గ్రామ సారధులను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు వలంటీర్లతో కలిసి ప్రతి ఇంటికి ఐదు రోజుల సమయాన్ని కేటాయించి వారికి చేకూరిన లబ్ధిని వివరించి జగన్ వల్ల జరిగిన మేలు, రాబోయే రోజుల్లో జరగబోయే మేలు గురించి వివరించాలన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని క్షేత్రస్థాయిలో వివరించడంలో మండల ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ సారధులు కీలక పాత్ర వహించాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ చేకూరిన లబ్ధి గురించి వివరించడంలో కీలక పాత్ర వహించాలని ఆయన కోరారు.

2024లోనూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి....

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 2024లోనూ ప్రభుత్వం ఏర్పడుతుందని, దీనికి ఎన్ని సమస్యలున్నా పట్టించుకోకుండా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ప్రతిపక్షం, ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తుందని, దానిని నమ్మకుండా చిన్న చిన్న సమస్యలున్నా పట్టించుకోకుండా పార్టీ నాయకులంతా సమష్టిగా సీఎం జగన్ నిర్దేశించిన సైనికులతో ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజక వర్గ ఇన్‌చార్జి పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు 50 శాతం పదవులు కేటాయించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో పిఆర్కే సచివాలయ కన్వీనర్లు, గ్రామ సారధులు చేపట్టాల్సిన విధులను వివరించారు. అదే విధంగా మండల కన్వీనర్ల బాధ్యత గురించి తెలియపరుస్తూ అందుకు సంబంధించిన మెటీరియల్‌ను ఆయా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఆయా మండల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, రాష్ట్ర డైరెక్టరు కామనబోయిన కోటయ్య, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, వివిధ మండలానికి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించండి



దుర్గిలో వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును మహిళలకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అక్క చెల్లెమ్మలు దీవించాలని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మూడో విడత వైఎస్సార్ ఆసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గత మూడు విడతలుగా మొత్తం రూ. 20.17 కోట్లు డ్వాక్రా అక్కచెల్లెమ్మల ఋణాలకు సంబంధించి బకాయిలను జగనన్న ప్రభుత్వం చెల్లించిందన్నారు. 2020–21 సంవత్సరం మొదటి విడతగా రూ. 6.66 కోట్లు, 2021–22 రెండవ విడతగా రూ. 6.79 కోట్లు, 2022–23 మూడో విడతగా రూ. 6.72 కోట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. మొత్తం 813 గ్రూపులకు గాను 8039 మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డి గ్రేడ్‌కు పడిపోయిన మహిళా సంఘాల ఖాతాలను జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎ గ్రేడ్‌కు చేర్చిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. వర్షం సైతం లెక్కచెయ్యక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం, డ్వామా పిడి బి బాలునాయక్, ఎంపీపీ యేచూరి సాయి శంకర్, జెడ్పీటీసి శెట్టిపల్లి యలమంద, మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, వైస్ ఎంపీపీలు ఊరిబండి ఏగయ్య, చల్లా శ్రీనివాసరావు, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, యూత్ విభాగం కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, పార్టీ నాయకులు కటకం చిన వెంకటయ్య, సర్పంచ్‌లు చాట్ల శాంత రమేష్, తోటకూర నాగేశ్వరరావు, గంగారపు లక్ష్మి వెంకటరెడ్డి, నాలి రామయ్య, ఎంపీటీసీలు కటకం పలు గ్రామాల యానియేటర్లు, సీసీలు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారం అయ్యే వరకు కృషి చేయాలి

మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

పిడుగురాళ్ల: సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ప్రతి కౌన్సిలర్ ప్రయత్నిస్తూనే ఉండాలని, పట్టు విడవని విక్రమార్కుడిలాగా ప్రయత్నించాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం అత్యవసరసమావేశం చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దృష్టికి కౌన్సిల్ సభ్యులు స్థానిక సమస్యలు పలు మార్లు ప్రస్తావిస్తున్నామన్నారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని ఉన్న 31 వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు అభివృద్ధి పనుల్లో కూడా చేపట్టడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల సమస్యలు ఆలస్యమైనంత మాత్రానా అసంతృప్తి చెందకూడదని, సమస్యను మళ్లీ కౌన్సిల్ సమావేశంలో దృష్టికి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈసందర్భంగా తెలియజేశారు. కౌన్సిలర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ పట్టణశివారుల్లో అనుమతులు లేకుండానే లే అవుట్‌లు వేస్తూ విక్రయాలు నిర్వహిస్తున్నారని, అలాగే తమ వార్డులో గ్రౌండ్ వాటర్ తగ్గిపోయ్యాని, వాటర్ ట్యాప్‌లు ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. కౌన్సిలర్ మాదాల కిరణ్ కుమార్ మాట్లాడుతూ రెండునెలల్లోనే డీజిల్ ఖర్చు రూ. 12,32,676 అవ్వటంపై ఆయన వివరాలు అడిగారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్ని వాహనాలు ఉన్నాయి, ఎన్ని ట్రిపుల్ తిరుగుతున్నాయి, రోజుకు ఎన్ని టన్నుల చెత్తను సేకరించి తరలిస్తున్నార. జీపీఎస్ వాహనాలకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. దీనికి డీఈ సత్యనారాయణ మాట్లాడుతూ పిడుగురాళ్ల, నర్సరావుపేట, సత్తెనపల్లి నుంచి చెత్త తీసుకొని వచ్చి ఇక్కడ రోజుకు 12 టన్నులు కంపోస్టు ఎరువు, గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాప్ ఉందని తెలిపారు. వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ తన 7వ వార్డులో కొన్ని గృహాలకు పైపులైన్‌లు వేయాలంటే అధిక ఖర్చు అవుతుందని, అందుకు స్థానికులే నగదు చెల్లించాలని చెబుతున్నారు, అది ప్రభుత్వం వారే చెల్లిస్తే బాగుంటుందని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. కౌన్సిలర్ కొక్కెర శ్రీను, కౌన్సిలర్ అన్నెం పద్మావతి తమ వార్డులోని సమస్యలను వివరించారు. కౌన్సిలర్ శ్రీరంగ రంగ రజని, కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను రెండు నెలలు అవుతున్నా పరిష్కారం కాలేదు. కరెంట్ పోల్స్ కావాల్సిన నగదు చెల్లించినా ఇంకా పనులుప్రారంభం కాలేదన్నారు. కౌన్సిలర్ అజ్మీర దేవిక తమ వార్డులో సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యనారాయణ, మేనేజర్ శివప్రసాదరావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

దుర్గి: ఈ నెల 3న నిర్వహిస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. దుర్గి జెడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 459 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఎంఈఓ అల్లి సురేష్ తెలిపారు. పరీక్ష నిర్వహణకు పటిష్ట చర్యలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులు 9గం॥ల వరకు పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు. మొత్తం 6 పేపర్లుకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, చీఫ్‌ల వద్ద సెల్‌ఫోన్లు నిషేదం అమలులో ఉందన్నారు. ఇన్విజిలేటర్లకు శనివారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు సక్రమంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

గురజాల : విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఉన్నం అప్పారావు ట్రస్టు నిర్వాహకుడు ఉన్నం మల్లిఖార్జునరావు విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని తేలుకుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజా నగర్ సర్పంచ్ ప్రమాణ స్వీకారం

దుర్గి: మండల పరిధిలోని రాజానగరం గ్రామ సర్పంచ్‌గా బాణావత్ ధ్వాళీబాయి కోంటీనాయక్ శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. గత ఒప్పందంలో భాగంగా మమ్ము శివరాం నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై ఆమెను అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ పిఆర్కే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేసి పార్టీ ప్రతిష్టనుఇనుమడింపజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వారి రథోత్సవం



కోలాట కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

మాచర్ల: పట్టణంలో వేంచేసియున్న కోదండ రామాలయంలో శ్రీరాముని కల్యాణం సందర్భంగా గురువారం రాత్రి భారీ స్థాయిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని రథాన్ని లాగి శ్రీరామునికి జే జేలు పలికారు. మహిళలు కోలాటం నిర్వహిస్తూ స్వామి వారిని పుర వీధులలో ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో రాత్రి 11గం॥ల వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడవద్దు

సీఐ జయకుమార్

కారెంపూడి: క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కారెంపూడి సీఐ దార్ల జయకుమార్ హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌ల వ్యసనానికి యువత బానిసలుగా మారే ప్రమాదం ఉందని యువత ఎవరూ కూడా ఆ ఉచ్చులో చిక్కుకుని మోసపోవద్దని శుక్రవారం ఒక ప్రకటనలో సీఐ హెచ్చరించారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి చాలా మంది ఆర్థికంగా చితికిపోయి జీవితాలను నాశనం చేసుకున్నారని అలాంటి వారి ఉదంతాలను స్మరణలో ఉంచుకోవాలని హితవు పలికారు. క్రికెట్ బెట్టింగ్‌లపై పోలీస్‌శాఖ గట్టి నిఘా ఉంచిందన్నారు. ఆ ఊబిలో యువత పడవద్దన్నారు. ఎవరైనా బెట్టింగులకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే తెలపాలని కోరారు. బెట్టింగ్‌లకు పాల్పడుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత ఎవరూ కూడా బెట్టింగ్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దని సీఐ కోరారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లంతా మోసమని దాన్లో డబ్బులొస్తాయని ఆశ పడితే అది అంతా మాయ అని బుకీల ఉచ్చులో ఎవరూ చిక్కుకోవద్దని దీనివల్ల చాలా నష్టపోతారని కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

మాచర్ల: భారత విద్యార్థి ఫెడరేషన్ మాచర్ల నియోజక వర్గ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే ఎపిఆర్‌జెసి, పాలిటెక్నికల్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు శుక్రవారం కోరారు. నియోజక వర్గంలోని ఎస్ఎఫ్ఐ, జెవివి, యూటీఎఫ్‌ల ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 20వ తేదీ నుంచి ఉచిత కోచింగ్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని రామాటాకీస్ లైన్, ఆంధ్రాబ్యాంక్ పైనున్న యాపీల్ స్కూల్ ప్రాంగణంలో ఈ కోచింగ్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్ చదివిన వారు ఎపిఆర్‌జెసి, పాలిటెక్నికల్ ఎంట్రన్స్‌పరీక్షలు రాయబోయే వారు ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు : 7993100628, 7075395639, 9553819436లను సంప్రదించాలన్నారు.

మహిళాభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: మహిళాభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయమని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం మూడవ విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం నవరత్నాల పథకం తీసుకొని వచ్చి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సర్వే నిర్వహించి సచివాలయ వ్యవస్థ ద్వారా ఆమోదించి ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారన్నారు. అర్హత ఉన్న వారికి అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నెక్కి నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. పిడుగురాళ్ల సమీపంలో సుమారు రూ. 300 కోట్లతో ప్రభుత్వ వైద్యశాలలను నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే నిర్మాణం పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. అనంతరం పిడుగురాళ్ల పట్టణంలోని 538 స్వయం సహాయక సంఘాలలోని 5199 సభ్యుల ఖాతాలకు రూ. 3,49,86,846 నగదు చెక్కును అందించారు. అలాగేపిడుగురాళ్ల మండలంలోని 846 స్వయం సహాయక సంఘాలోని 8460 సభ్యుల ఖాతాలకు రూ. 3,98,86,846 చెక్కును, అలాగే మాచవరం మండలంలోని 810 స్వయం సహాయ సంఘాలలోని 8100 సభ్యుల ఖాతాకు రూ.5,49,86,846 నగదు చెక్కును డ్వాక్రా సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, మాచవరం మండల కన్వినర్ చౌదరి సింగరయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, కౌన్సిలర్లు మాదాల కిరణ్‌కుమార్, ఆనంద్, జడ సూరి, అజ్మీర శారద, అన్నెం పద్మావతి, కత్తెరపు వాసుదేవరెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎస్టీల ఆత్మగౌరవాన్ని పెంచిన సీఎం వైఎస్ జగన్

మాచవరం: ఎంతో కాలంగా తండాలుగా ఉన్న గ్రామాలను గ్రామ పంచాయతీలుగా చేసి, ఎస్టీలు స్వయం పాలనతో ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీరుక్మిణీపురం సచివాలయ పరిధిలోని నాగేశ్వరపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తండాలు ఇతర గ్రామంలో విలీనమై ఉండడంతో, గ్రామంలో పనులు జరగాలంటే విలీనమైన గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. గ్రామంలో నూతన గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో ఇప్పటికే రూ.45 లక్షలతో సీసీ రోడ్లు, నాడు–నేడు ద్వారా రూ.16 లక్షలు, డ్రైనేజీ కోసం రూ.5 లక్షలతో పనులు పూర్తి చూసినట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ మంచి నీరు అందించేందుకు ఇంటింటికీ కుళాయి ఏర్పాటు కోసం జలజీవన్ మిషన్ ద్వారా రూ.23 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ జె.శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాదు, గ్రామ సర్పంచ్ రాతల సుశీలాభాయి బాలాజీ నాయక్, ఎంపీటీసీ మూఢావత్ మంగమ్మ భాయి, శ్రీశైలం నాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ బాణావత్ రమణాబాయి, చినకోటేశ్వరావు నాయక్, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్, ఈఓఆర్‌డీ వెంగళరావు, గ్రామ నాయకులు బాబూరావు నాయక్, నరసింహా నాయక్, ఎం.శ్రీను నాయక్, హనుమంతరావు నాయక్, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీచెన్నకేశవ స్వామి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



పోస్టర్లు, పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: పల్నాటి జిల్లాలో అత్యంత వైభవంగా జరగబోయే పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి తిరునాళ్ళను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వారి పోస్టర్లు, పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్నాటి ప్రజల ఇలవేల్పు శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గోపవరపు నాగేశ్వరరావు, సభ్యులు, అధికారుల చేతికి రూ. 75వేల చెక్కును ప్రభుత్వ విప్ పీఆర్కే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ రమణబాబు, కౌన్సిలర్లు పోలా శ్రీను, కామనబోయిన కోటయ్య, రంగా చెన్నయ్య, చిల్లంచర్ల సత్యం, వేముల కళ్యాణి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటర్‌కార్డుకు ఆధార్ లింక్ చేసుకోవాలి

తహసీల్దార్ పుల్లారావు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటర్‌కార్డుకు వారి ఆధార్ నంబర్‌ను లింక్(అనుసందానం) చేసుకోవాలని తహసీల్దార్ కట్టికోట పుల్లారావు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో మొత్తం 82 శాతం మంది ఓటర్లు తమ ఓటరుకార్డుకు వారి ఆధార్‌నంబర్‌ను లింక్ చేసుకున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 11 గ్రామాల్లో మొత్తం 50 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నాయని ప్రతి పోలింగ్ బూత్‌లెవల్ ఆఫీసర్ వారి పరిధిలో ఉన్న ఓటర్ల ఐడి నంబర్‌కు వారి ఆధార్ నంబర్‌ను లింక్ చేస్తారన్నారు. మొత్తం 40,654 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 19,600, మహిళలు 21,051, థర్డ్ జనరల్ ఓటర్లు 3 గ్గురు ఉన్నట్లు తెలిపారు.

యరపతినేని టోల్ వసూళ్లు రూ. 3 కోట్లు !

- ఏప్రిల్ 14 నుంచి భారీ వాహనాలు పట్టణంలోకి అనుమతించం
- ఏప్రిల్ 10 నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తాం
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ప్రైవేటు కాంట్రాక్టర్ల వద్ద టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు టోల్ వసూళ్లు ఆపుతానని భయపెట్టి వారి వద్ద నుంచి రూ. 3 కోట్లు ముడుపులు తీసుకొని బైపాస్ రోడ్డు పూర్తికాకుండా ఉండేందుకు అడ్డుపడ్డాడని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మున్సిపల్ అత్యవసర సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణానికి ప్రధాన సమస్య బైపాస్ సమస్య ఈ బైపాస్ సమస్యను పరిష్కరించేందుకు గత నాలుగేళ్లుగా తాను నిరంతరం కృషి చేసి బైపాస్ బాధితులకు నష్టపరిహారం అందించడంతో పాటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదు కూడా కాంట్రాక్టర్ చేతనే చెల్లించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14 వరకు బైపాస్ నిర్మాణం పూర్తి చేసి రైల్వే బ్రిడ్జిని కూడా పూర్తి చేస్తామని గతంలో హైవే వారు హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు మే నెల వరకు గడువు ఇస్తే పూర్తి చేస్తామని తెలుపుతున్నారు. అయితే అందుకు తాము అంగీకరించటానికి నిరాకరిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి కావాల్సిన అనుమతులన్ని గత జనవరిలోనే తానే స్వయంగా సెక్రటరేట్ చుట్టూ తిరిగి ఇప్పటించడం జరిగిందన్నారు. ఇక ఆలస్యమైతే సహించేది లేదిన, అవసరమైతే టోల్‌గేట్ వద్ద ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేయడానికై నా సిద్ధమని హెచ్చరించారు. భారీ వాహనాలు పిడుగురాళ్ల పట్టణంలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అంటే 12 గంటల పాటు పట్టణంలోకి అనుమతించేది లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు ఎంత దూరమైనా పోతామన్నారు.

పారిశుద్ధ్య పనులు మెరుగు పర్చాలి

మాచర్ల రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను మెరుగు పరిచేందుకు దోహదపడే విధంగా ఇంటింటికి చెత్త సమీకరణ చేయాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి భాస్కర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పరిస్థితి, కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేసేందుకు సహకరించాలన్నారు. గ్రామంలో సిబ్బంది తీసుకుంటున్న చర్యలు బాగున్నాయన్నారు. ఇదే విధంగా ప్రతి పంచాయతీ పరిధిలోని అధికారులు పనిచేయాలన్నారు. ప్రతి వారం కార్మికులతో కాఫీ విత్ డే అందరూ కలిసి పాల్గొని వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయితీల రాబడిలో సర్పంచ్‌లు, అధికారులు సమిష్టిగా పనిచేసి ఆదాయ వనరులను పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, ఎంపీడీఓ కోటేశ్వరరావు, కార్యదర్శి సుజాత, దస్తగిరి పాల్గొన్నారు. అనంతరం భాస్కర్‌రెడ్డి సర్పంచ్ ఘనంగా సన్మానించారు.